కథ

# అందమైన అపాయం

విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో గోదావరి ఎక్స్‌ప్రెస్ కదలడానికి సిద్ధంగా ఉందని ఎనౌన్సరు పదే పదే మూడు భాషల్లోనూ చెప్తోంది.

జాగ్రత్తగా సామాన్లన్నీ సర్దుకుని కూర్చున్నారు లీల, గోపాల్. ఇంకొంచెం సేపట్లో ట్రైన్ కదలబోతుండగా ఓ అందమైన అమ్మాయి, ఓ యువకుడు హడావుడిగా ఎక్కేరు. సీటు నెంబరు చూసి, అతను ఆమెని కూర్చోబెట్టేడు. ఆమె కిటికీ వైపు తిరిగి కూర్చుంది.

''జాగ్రత్త తల్లీ-బాబూ-అమ్మాయి జాగ్రత్త. చూడమ్మా మంజూ! ఏం కావాలన్నా అబ్బాయిని అడుగు. మొహమాట పడకు. ఇబ్బంది పడకు. స్టేషనుకు అక్క, బావ వస్తార్లే. కంగారుపడకు. అయినా, అబ్బాయి ఉన్నాడు కదా. కంగారు పడకిలే.. బాబూ! మా భాను ఎడ్రసూ, ఫోను నెంబరూ ఉన్నాయి కదా? దిగగానే ఓసారి ఫోను చెయ్యి బాబూ! మరేం అనుకోకు. అమ్మాయికి కొత్త. ఎప్పుడూ ఒంటరిగా ఇలా ప్రయాణం చెయ్యలేదు. నా భయం నాది'' అంటూ ఓ ఏభై ఏళ్ళు పైబడ్డ ఓ బట్టతలాయన ఏ పనిగా చెప్పిందే చెప్పి అప్పగింతలు పెడ్తున్నాడు.

లీల చిన్న నవ్వుతో కుతూహలంగా వాళ్ళని చూస్తోంది. ట్రైన్ నెమ్మదిగా కదిలింది.

అమ్మాయి, ''నాన్నా! నువ్వుండు! మరి నడవకు. నాకేం భయం లేదు. ఈయన ఉన్నారుగా! ఫోన్ చేయిస్తాలే..'' కిటికీలోంచి చెయ్యి ఊపుతూ గట్టిగా చెప్పింది.

''ప్లీజ్, అక్కయ్యగారూ-ఆ మాట అనకండి. ఏదో కాస్త సాయం అంటే ప్రతి పైసా ఖర్చుకీ ముక్కు మొహం తెలీని వ్యక్తిని దోచేయడమే...ఇలాంటి అమ్మాయిని భార్యగానా..అబ్బో! వద్దండి! అందమైన అమ్మాయి అంటే, అందమైన అపాయం అని అర్ధమైంది'' అన్నాడు శేఖర్.

ట్రైన్ స్పీడందుకుంది. ఆమె నిదానంగా సర్దుకుంది. అప్పటి దాకా గేటు దగ్గరున్న శేఖర్ వచ్చి తన సీట్లో కూర్చుని, ''మీ నాన్నగారికి మరీ చాదస్తంలా ఉంది! ఎన్ని అప్పగింతలు?'' అంటుంటే ఆమె నవ్వింది.

''ట్రైన్ టైముకి బొటాబొటీగా వచ్చేం కాబట్టి సరిపోయింది కానీ, లేకపోతే ఇంకా మీ బుర్రవ పోయేది. అదృష్టవంతులు!'' అంది.

ఎదురుసీట్లలో కూర్చున్న లీల, గోపాల్ కొంచెం ఆసక్తిగా వీళ్ళనే గమనిస్తున్నారు. అది గ్రహించి మంజులత కొంచెం ఇబ్బందిగా సర్దుకుంది. గోపాల్ బాగుండదనుకుని, పేపరు తీసి ముఖానికి అడ్డంగా పెట్టుకుని చాటుగా చూస్తున్నాడు.

ఆ అమ్మాయి చాలా అందంగా ఉంది. ఎంత సేపైనా చూడాలనిపించేలా ఉంది. అతను అదృష్టవంతుడు. ఓరగా తన భార్యని చూసేడు. లీల నలుపు కాకపోయినా చామనచాయకి కాస్త తక్కువే. మరీ సన్నగా దువ్విన జుట్టు, పెద్ద బొట్టు, కళ్ళకి మందంగా కాటుక..గోపాల్ నిట్టూర్చి తల తిప్పుకున్నాడు.

పెళ్ళయి ఐదేళ్ళయింది. పిల్లల్లేకపోయినా పిల్లల తల్లిలాగే తయారయింది.

లీల కూడా అంతే. ఉండీ ఉండీ వాళ్ళిద్దర్నీ దొంగ చూపులు చూస్తోంది. వాళ్ళు ఈ లోకంలో లేరు. తెగ కబుర్లు చెప్పేసుకుంటున్నారు. చిన్నగా నవ్వుకుంటున్నారు. కొత్త జంటలా ఉన్నారు. అందుకే ఆ కబుర్లవీ. ఈ ముచ్చట్లు ఇంకెన్నాళ్ళు. తాము మాత్రం, పెళ్ళయిన కొత్తలో అయినా ఇలా ఉంటే కదా? అసలు ఏకాంతం అనేది ఉంటే కదా? ఎప్పుడూ ఎక్కడికీ తీసికెళ్ళ లేదు. అత్తగారు, మామగారు, మరుదులు, ఆడబడుచులు.. ఇల్లంతా ఎప్పుడూ ఒకటే హడావిడి. ఎక్కడ చూసినా మనుషులే. చిన్న ఇల్లు. ఓ ఆచ్చటా ముచ్చటా ఉంటే కదా? ఇద్దరూ కలిసి ఏ ఊరన్నా తిరిగి రావాలనుండేది. అదీ తీరలేదు. పోరగా పోరగా ఇన్నాళ్ళకి ఎలాగో వీలు చూసుకుని హైదరాబాద్‌లోని తన మరిది ఇంటికి, అదీ గృహప్రవేశం కాబట్టి బయల్దేరక తప్పలేదు. అతనే నయం. ఉద్యోగం రాగానే తన దారి తను చూసుకున్నాడు. రెండేళ్ళలో ఇల్లు కొనుక్కున్నాడు. పెళ్ళి చేసుకున్నాడు. అన్నింటా స్వతంత్రమే. అతని భార్య అదృష్టవంతురాలు. లీల ఆలోచిస్తూనే ఉంది.

ఇంతలో ట్రైను ఆగడం, ఏవేవో చిరుతిళ్ళు, పుస్తకాలు, కాఫీలు, టీలు అమ్మే వాళ్ళ అరుపులు.. ఆమె ఈ లోకంలోకి వచ్చింది.

ఎదురు సీట్లో అతను లేడు. ఆ అమ్మాయి కిటికీ లోంచి బయటికి చూస్తోంది. అతను రెండు చేతుల నిండా ఏవేవో తిండి వస్తువులు, మంచినీళ్ళ సీసా తెచ్చేడు. మంజు అందుకుంది.

''చాలా? ఇంకేమైనా తీసుకురానా?'' అడిగేడతను.

''ఇప్పుడింకేం వద్దు. ఇంక రండి. ట్రైయిన్ కదిలేలా ఉంది '' అంది. ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ తింటున్నారు. ఈలోగా కూల్‌డ్రింక్సు అమ్మే కుర్రాడు వచ్చేడు. ఆ అమ్మాయి అటు చూడగానే అతను చటుక్కున లేచి, 'థమ్సప్' కొని ఇచ్చేడు. తీసుకుంది. ఇద్దరూ తాగుతున్నారు. లీల భర్త వేపు చూసింది. కూల్‌డ్రింకు తాగుతున్న ఆ అమ్మాయిని చూస్తున్న అతను చటుక్కున తల తిప్పుకున్నాడు.

''ఏవండీ!'' మెల్లిగా పిల్చింది లీల. ''నోరెండి పోతోంది. ఓ కూల్‌డ్రింక్..'' ఇంకా మాట పూర్తి కాకుండానే,

''ఇందాకే చెప్పచ్చుకదా? నీళ్ళు పట్టేవాడిని'' అన్నాడు.

లీల కోపంగా చూసింది. ''వాళ్ళుని చూడండి. ఆ అమ్మాయి అడగకుండానే ఎలా కొన్నాడో-మీరూ ఉన్నారు-మరచెంబు మొహం'' అని మెల్లిగా గొణిగింది.

''ఏంటీ ఆ సణుగుడు? కాస్త గట్టిగా చెప్పు'' అన్నాడు గోపాల్.

మంజులత నవ్వితే బాగుండదని ఆపుకుంది.



శేఖరం పుస్తకం అడ్డుపెట్టుకుని నవ్వు న్నాడు. ఈలోగా జామకాయలు బుట్టతో వచ్చేడ డు.

''రండి సార్-రండి! రండి! దొర ద జామ కాయలు, మళ్ళీ దొరకవు. తొందరగా క్కోండి సార్'' ఒకటే అరుపులు. చాకచక్యంగా ందరికీ అమ్మేస్తున్నాడు.

లీలకి దోరకాయలు కొరుక్కుతినడ అంటే ఇష్టం.

''ఎలా అబ్బాయ్?'' అడిగిందావె ''పది రూపాయలకి నాలుగండి'' లీల ఏదో అ యేం తలో, గోపాల్ ''ఇదిగో ఆరు ఇస్తే ఇవ్వు కపోతే వెళ్ళిపో'' అన్నాడు.

ఆ అబ్బాయి- ''ఐదు కూడా ఇ నండి. కొంటే కొనండి. లేకపోతే లేదు'' అన్నాడు నిర్ల క్ష్యంగా.

మంజు ఆ పళ్ళనే చూస్తుండడం గమనించి, శేఖర్-

''జాంపళ్ళంటే ఇష్టమా?'' అడిగేడు. ''ఇష్టం లేని వాళ్ళుంటారా?'' ఎదురు ప్రశ్న వేసింది.

''అయితే తీసుకోవచ్చుగా?'' అన్నాడు. వెంటనే మంజులత దోరగా ఉన్న కాయలు రెండు తీసింది. ఆ అబ్బాయి మరో రెండు బలవంతంగా ఇచ్చేడు. మంజు శేఖర్ వైపు చూసింది.

**కె. రాజేశ్వరి**

''రెండు చాల్లేవోయ్'' అన్నా అతను వినిపించుకోలేదు.

''చాలా బాగుంటాయి సార్..మళ్ళీ తినాలనిపిస్తే దొరకవు. ఉంచండి'' అంటూ అంటగట్టేడు. శేఖర్ కొంచెం ఇబ్బందిగా మొహం చిట్లించి నసుగుతూనే పది రూపాయలిచ్చాడు. ఇంకో నలుగురూ అలాగే కొన్నారు. లీలకి ఉసూరుమనిపించింది. గోపాల్ సర్దుకుని,

''మనం అంతా కలిసి ఒకేమాట అంటే చచ్చినట్టు ఇచ్చేవాడు వెధవ. ఒకరు బేరం ఆడుతూంటే ఇంకోరు ఆగాలికానీ, తొందరపడితే ఇలాగే బెట్టు చేస్తారు.'' అన్నాడు.

మంజు ''అక్కయ్యగారూ. ఇవి మీకు..''

అంటూ రెండు జామకాయలు ఇవ్వబోయిం
లీల.

''ఒద్దమ్మా'' అంటూ మొహం తిప్పుకుంది
మంజు వినలేదు. బలవంతంగా ఇచ్చింది.

లీల ఇబ్బంది పడింది. వాళ్ళిద్దరూ చెర
తింటూ కబుర్లు చెప్పుకుంటున్నారు.

గోపాల్ లీల చేతిలో పళ్ళు తీసుకుని లేచా
లీల ఆశ్చర్యంగా చూసింది. శేఖర్, మంజు కూ
చూస్తున్నారు. అతను వెళ్ళి, ఆ పళ్ళు రెం
శుభ్రంగా కడిగి తెచ్చి, భార్యకోటిచ్చి, తన
తీసుకున్నాడు. లీలకి తినాలనిపించలేదు.

''తినవే'' అన్నాడు. ''నాకొద్దు'' అం
అతనేం మాట్లాడలేదు.

రాత్రయింది. లీలకి చిన్న కునుకు వచ్చిం
గోపాల్ ఆ అమ్మాయిని దొంగచూపులు చూ
న్నాడు. ట్రైన్ ఆగి, తినడానికి చిరుతిళ్ళు దొరి
ప్పుడల్లా ఆ అమ్మాయి అడుగుతోంది. శే
వాలకం చూస్తే పెద్దగా ఇష్టం ఉన్నట్టు లేదు.

''అబ్బే- అవి బాగుండవు.. ఇంత ఖరీదు వ్యే
అలా అంటున్నాడు. అయినా మధ్య మ
కొనడం తప్పలేదు. ఎందుకంటే, ఆ అమ్మా
''మీరేం కొనక్కర్లేదులెండి- నేను కొనుక్కో
లను'' అంటూ ఓసారి తన హేండ్‌బేగ్ తీస్తో
పాపం శేఖర్‌కి తప్పలేదు.

సరిగ్గా అప్పుడే ట్రైన్‌లో ఏదో సందడి.. ట్రై
పట్టాల మీద నుండి వచ్చే శబ్దం కొద్దిగా మారిం
గోదావరి బ్రిడ్జిమీదుగా లయబద్ధంగా చప్పు
చేస్తూ నెమ్మదిగా వెళ్తోంది. దూరంగా మిణు
మిణుకుమంటున్న లైట్లు, నిండుగా ప్రవహిస్త
గోదావరిని రెప్పవాల్చకుండా చూస్తోంది మం
లత.

ఆ కంపార్ట్‌మెంట్‌లో చాలామంది తమ
రున్న చిల్లర తీసి ఏదో ఒక నాణెం నదిలోకి విసి
చెంపలు వేసుకుని కళ్ళు మూసుకుని దండం పె
కుంటున్నారు.

లీల, గోపాల్ కూడా చిల్లరతీసి నదిలోకి వి
భక్తిగా కళ్ళుమూసుకున్నారు. మంజుకీ డబ్బు
నదిలోకి విసరాలనిపించింది.

''మనమూ వేద్దామా?'' అడి
గింది శేఖర్‌ని.

అతను విసుగ్గా ముఖం చిట్లించి
''ఎందుకూ, దండగా- నాకు
డబ్బులు అలా పారేయడం
నచ్చదు'' అన్నాడు.

''పోన్లెండి. నేను వేస్తాను''
అంటూ బేగ్ తెరిచి చూసి
''అరే- చిల్లరలేదు'' అంది ఇంకా
వెతుకుతూనే.

''నేనుండగా నీ బేగ్‌లో చిల్లరెం
దుకుంటుంది?'' మనసులో తిట్టుకుంటూ జేబు
లోంచి పావలా కాసు తీసిచ్చేడు. వెంటనే దాన్ని
నదిలోకి విసిరి చేతులు జోడించి కళ్ళు మూసు
కుంది. రైలు గోదావరి దాటేదాకా కిటికీలోంచి
తొంగి చూస్తూనే ఉంది.

''నీ డబ్బులని గోదావరి మింగింది. ఇంక
సరిగ్గా కూర్చుంటే బాగుంటుంది. లేదా నాకు
చిన్న అవకాశం ఇస్తే నేను అటు జరిగి కూర్చుం
టాను.'' మనసులో ఆనందంగా ఉన్నా బయటకి
మర్యాద కోసం- అదీ తమనే అదే పనిగా గమని
స్తున్న ఎదుటి బెర్తు వాళ్ళని దృష్టిలో పెట్టుకుని
అన్నాడు.

''సారీ-'' అంటూ మంజు సరిగ్గా సర్దుకుంది.

లీలకి చిన్నగా కునుకు వస్తున్నట్టుంది. ఈలోగా భోజనం ఆర్డరు అంటూ వచ్చేడు. లీల ఓసారి కళ్ళు తెరిచి చూసి పడుకుంది. మంజు, ''రెండు టిక్కెట్లు...'' అంటుంటే శేఖర్, ''రెండు కాదు.. ఒక్కటే.. నాకు అక్కర్లేదు'' అన్నాడు.

మంజు ''అదేం?'' అని అడిగింది.

శేఖర్ నవ్వి, ''బయల్దేరిన దగ్గర్నుండి ఏదో ఒకటి నోట్లో పడుతూనే ఉందిగా? కడుపులో ఖాళీ ఏదీ? నేనింకేం తినలేను'' అన్నాడు.

మంజు గలగలా నవ్వి, ''ఏం మనిషండీ బాబూ- ఈకాస్త చిరుతిండికేనా అంత ఇబ్బంది పడిపోతున్నారు? అయినా దేని దారి దానిదే. భోజనం చెయ్యకపోతే నేనుండలేను బాబూ! నాన్న మరీ మరీ చెప్పేరు. భోజనం మానవద్దని.. మీకు అక్కర్లేకపోతే ఒక్క టిక్కెట్టే తీసుకోండి'' అంది. తన బేగ్ తియ్యబోతూంటే శేఖర్ ఆమె చెయ్యి పట్టి ఆపి, ''మీ నాన్నగారితో నేనూ చెప్పేను. జాగ్రత్తగా అన్నీ దగ్గరుండి చూస్తానని. టిక్కెట్లు నేను తీసుకుంటాను.'' అని డబ్బు తీసి ఓసారి లెక్క చూసుకుని నెమ్మదిగా, ఏభై నోటు తీసేడు.

''సార్! త్వరగా డబ్బులివ్వండి'' అంటుంటే విసుక్కుని, ''నేనేం చేస్తున్నానో తెలీడం లేదూ?'' అంటూనే డబ్బులిచ్చేడు. అతను మీల్సు టిక్కెట్లు, చిల్లర మంజు చేతికిచ్చేడు. శేఖర్ ఆమెని డబ్బులు అడగాలా, వద్దా అని కాస్త తటపటాయించి ఊరుకున్నాడు.

''భోంచేసి ఈ బెర్తుమీదే పడుకో. నేను పై బెర్తుమీద పడుకుంటాను. నాకు చాలా తల నొప్పిగా ఉంది. నన్ను లేపొద్దు'' అన్నాడు.

''మంచినీళ్ళు, ఓ అరడజను అరిటిపళ్ళు తెచ్చేసి పడుకోండి. ఇంకేం అక్కరలేదు.'' అంటూ డబ్బులిచ్చింది. శేఖర్ వెంటనే డబ్బులు తీసుకుని జేబులో వేసుకుని, ''అరటి పళ్ళు ఇప్పుడెందుకు? అర్జెంటా?'' అడిగేడు.

మంజు, ''భయపడకండి.. పళ్ళు నాకోసం కాదు. మీరే నాలుగు తిని పడుకుంటారని..'' అంది.


''థాంక్స్.. నాకేం వద్దు. నేను పడుకోవాలి.'' అంటూనే పైకెక్కి పడుకున్నాడు. ఏ స్టేషన్లోనూ కదల్లేదు. గోపాల్ ఆ అమ్మాయి వైపు చూసేడు. ఏదో నవల్లా పుస్తకం చదువుతోంది. ఈలోగా భోజనం వచ్చింది. ఆమె తన భోజనం తీసుకుని బెర్తుమీద పెట్టుకుని తినడం పూర్తి చేసింది. గోపాల్ లీలను లేపితే లేచి విసుగ్గా చూసింది. ''బాగా పొద్దుపోయిందే- ఏదో ఒకటి తిని పడుకో. అలా కూర్చుని కునికి పాట్లు పడితే రేపు మెడ పట్టేస్తుంది. గోల పెడ్తావు లే..'' అన్నాడు.

ఆమె బెర్తు క్రింద నుండి వైర్‌బేగ్ తీసింది. ఇంట్లో చేసి తెచ్చిన మినపరొట్టె, కొబ్బరి చెట్నీతో ఇద్దరూ తిన్నారు. ఈలోగా ట్రైన్ ఆగింది. మంజు ''సార్- ఏం అనుకోకండి- నాకు కొంచెం అరటి పళ్ళు, మంచి నీళ్ళు తెస్తారా?'' అంది.

గోపాల్ నవ్వి, ''ఇందులో అనుకోవడానికేం ఉంది- విత్‌ప్లెజర్'' అంటూ ఆమె చేతిలోని సీసా అందుకున్నాడు. 'అరటి పళ్ళు అతను వద్దన్నాడుగా? ఇంకా ఏం తింటుంది బాబూ..' అనుకున్నాడు కూడా.

అతను ట్రైన్ దిగి మంచి చక్కెర కేళీలు ఓ అర డజను, మంచినీళ్ళు తెచ్చి ఇచ్చాడు. ఆమె డబ్బులివ్వబోతే తీసుకోలేదు.

'ఇందాకా నేను తీసుకోలేదా?' లీలకి ఒళ్ళు మండుతోంది. ''అతను చక్కా పైకెక్కి పడుకున్నాడు. ఈ అమ్మాయి ఈయన్ని పట్టింది. ఇందాకా జాంపళ్ళు కొనమంటే గీసిగీసి బేరం ఆడి కొనలేదు. ఇప్పుడేమో ఈవిడ గారు అడగ్గానే పళ్ళుకొని మరీ ఆమె చేతికందిస్తున్నాడు. కాస్త ఎర్రగా బుర్రగా ఆడపిల్ల కనిపించి కొంచెం మాట్లాడిస్తే చాలు. రెచ్చిపోతారీ మొగాళ్ళు. పెళ్ళాం అడిగితే లేదుగానీ- ఇప్పుడు ఆవిడగారు అడగ్గానే ఎలా



తీసుకొచ్చేడో-సిగ్గులేపోతేసరి...!

లీల ముఖం ముడుచుకుని బేగ్‌లో దుప్పట్లు తీసింది. మంజు అంది. "మీరు ఇ నుండి తెచ్చుకున్నట్లున్నారు-మీల్స్ కొను లేదు."

లీల ఏం మాట్లాడలేదు. గోపాల్ అన్నా "మా లీలకి బయటి తిళ్ళు ఏవీ నచ్చవు. అం ఏం కొనను. నాకేమో ఆరోగ్యం సరిగా ఉండ బయట ఏం తింటే ఏం వస్తుందోనని లీలకి భ అన్నీ తనే స్వయంగా చేస్తుంది" లీలవైపు ప్రే చూసి అన్నాడు.

"అయినా అన్నీ బోల్డు ఖరీదులు. ఇంట్లో అందులో సగం కూడా ఖర్చవదు. అందులో మా లీల చేసినవి, ఎంతో బ్రహ్మాండ ఉంటాయి. రుచి, శుచి అన్నీ బాగా ఉంటాయి చేతి వంటలో " అన్నాడు నవ్వుతూ.

మంజులత "అయితే మీరు లక్కీ ఫెలో మాట" అంది.

"అన్నమాటేం? ఉన్నమాటే" పెద్దగా న గోపాల్.

లీల దుప్పటి అతని చేతికిచ్చి "మీరు ఇ మాట్లాడుకుంటారా? నేను పడుకుంటా అంది.

మంజు "చాలా రాత్రయిందిగా నేనూ ప వాలి. గుడ్‌నైట్" అని తన దుప్పటి తీసి కుంది.

ఇంకా చీకట్లు పూర్తిగా తొలగక ముందే ద్రాబాద్ స్టేషన్లో రైలాగింది. రైలు ఆగే లీ లీల, గోపాల్ లేచి గబగబా అన్నీ సర్దేసుకున శేఖర్ బెర్తు దిగి తన బేగ్ సర్దుకున్నాడు. అ మంజులత లేచింది.

"అరే! అప్పుడే స్టేషన్ వచ్చేసిందా?" అ కంగారుగా లేచి, "ఏంటండీ ఇంతవరకూ లేపలేదు?" అంది నిష్ఠూరంగా.

శేఖర్ ఓసారి జేబు తడుముకుని, "ఇప్పు యింది? ఇప్పుడేగా ఆగింది. ముందు మీ రైనా వచ్చేరో, లేదో చూసి , తర్వాత నన్ను చ్చుకదా?" అన్నాడు.

ఇద్దరూ దిగేరు. ఈలోగానే "ఏమే మంజూ?" అన్న ఒక ఆడగొంతు విని మంజు "అక్కా-" అంటూ ఆమె చేతులు గట్టిగా పట్టుకుంది. "గుడ్ మార్నింగ్ బావగారూ!" అంటూ ప్రక్కనున్న అతన్ని పలకరించింది.

"గుడ్ మార్నింగ్-ప్రయాణం బాగా జరిగిందా? ఒక్క ర్తివీ..పాపం!" అంటూండగా మంజు "ఓ-చాలా బాగా జరిగింది. ఏదో-ఈయన కాస్త సాయం చేసేరు" అంటూ పక్కకి తిరిగి చూసింది.

లీల, గోపాల్ వాళ్ళ సామాన్లు దించడంలో సాయం చేస్తున్నాడు శేఖర్.

"ఎవరతను?" మంజు అక్క అడిగింది.

"డాడీ స్టూడెంటట..చిన్నప్పుడు స్టేషన్లో అనుకోకుండా కలిసేడు" అని "వెళ్దాం పదవే..అర్జెంటుగా కాఫీ పడాలి" అంది.

వాళ్ళు కదిలేరు. శేఖర్ ఆమె వెనక వెళ్ళకపో వడం గమనించి గోపాల్, "మీ శ్రీమతి మీకన్నా ముందే వెళ్తున్నారు. నడవండి. మాసామాన్లు మేం చూసుకుంటాం..మీకు శ్రమ కలిగించితే..సారీ" అన్నాడు.

శేఖర్ ఉలిక్కిపడి " నా శ్రీమతా? ఎవరూ నాకసలు పెళ్ళి కాలేదే?" అన్నాడు.

ఈసారి లీల, గోపాల్ తెల్లబోయేరు. "అదేం టండీ-ఆ అమ్మాయి మీ భార్య కాదా?" అడిగింది లీల ఆశ్చర్యంగా.

"కాదండీ! ఆమె ఊసెత్తకండి! మన గొంతులు వింటే మళ్ళీ వెనక్కొచ్చి, ఆటోచార్జీలు నా నెత్తిన రుద్దేస్తుంది. తొందరగా కదలాలి!" అన్నాడు.

ఆ ఇద్దరూ ఆశ్చర్యంగా చూసి "అసలు మీరెక్కడికి వెళ్ళాలి? ఆ అమ్మాయి సంగతేంటి? కొంచెం చెప్తారా?" గోపాల్ వదల్లేదు.

శేఖర్ నీరసంగా నవ్వి "నేనో నిరుద్యోగినండీ! ఈ ఊర్లో ఏదో ఇంటర్వ్యూ కోసం బయల్దేరాను. ఆ అమ్మాయి ఇంతకుముందు నాకు తెలీదు. స్టేషన్లో పరిచయం అయింది. మా మాస్టారుగారి అమ్మాయి. స్టేషన్లో అనుకోకుండా కనిపించి, తన కూతురు ఒక్కర్తే మొదటి సారిగా హైదరాబాద్ వెళ్తోందనీ, కాస్త సాయం చెయ్యమనీ అడిగేరు. కాదనలేక పోయేను. పైగా అంత అందమైన అమ్మాయి కంపెనీ-సరదాగా ఎంజాయ్ చెయ్యచ్చనుకున్నాను. అందమైన ఆడపిల్ల మైకంలో పడి, ఆ అమ్మాయి ముందు చులకన కావడం ఇష్టం లేక నా దగ్గర డబ్బెంత ఉందో కూడా చూసుకోకుండా ముందు, వెనుక ఆలోచించకుండా ఖర్చు పెట్టేసాను. ఒళ్ళు తెలీలేదు. ఇప్పుడు నాకు బొటాబొటీ డబ్బులు మిగిలాయి. ఈ ఊర్లో ఎక్కడుండాలో ఏం తినాలో? తిరుగు ప్రయాణం? నాకేం అర్థం కావడం లేదు..మీరే చూసేరుగా ఆ అమ్మాయి వాలకం!" అన్నాడు.

లీల, "మీరిద్దరూ భార్యాభర్తలనుకున్నాను. చిలకా గోరింకల్లాగా ఉన్నారనుకున్నాను. అందమైన జంట అనుకున్నాను.." లీల మాటల్ని మధ్యలోనే కట్ చేస్తూ "ప్లీజ్, అక్కయ్యగారూ- ఆ మాట అనకండి. ఏదో కాస్త సాయం అంటే ప్రతి పైసా ఖర్చుకీ ముక్కు మొహం తెలీని వ్యక్తిని దోచేయడమే...ఇలాంటి అమ్మాయిని భార్యగానా..అబ్బో! వద్దండి! అందమైన అమ్మాయి అంటే, అందమైన అపాయం అని అర్థమైంది" అన్నాడు శేఖర్.

లీల ఫక్కున నవ్వింది. "అందరూ అలాగే ఉంటారా?" అంది.

గోపాల్, "మీకభ్యంతరం లేకపోతే మాతో రండి. మేం రెండు రోజుల్లో తిరిగి వెళ్ళిపోతాం. మాతోపాటే మీరూ వుండొచ్చు. అందరం కలిసి వెళ్లిపోదాం. ఇక్కడ మా తమ్ముడికి చాలామందితో పరిచయం వుంది. మీ ఉద్యోగప్రయత్నంలో ఏమైనా సాయం చేస్తాడేమో చూద్దాం. మరేం ఆలోచించకండి..పదండి!" అన్నాడు.

లీల అతనివైపు ఆశ్చర్యంగా చూసింది. పది రూపాయలు పెట్టి పళ్ళు కొనడానికి వెనకాడిన ఇతను ఇంకో మనిషిని తన స్వంత ఖర్చుతో రెండు రోజులు భరించి, ఛార్జీలు పెట్టి ఊరికి తీసికెళ్తాననడం ఆమెకేం అర్థం కాలేదు.

గోపాల్, శేఖర్ మాట్లాడుకుంటూ ముందుకు నడుస్తున్నారు. గోపాల్ మాటలు మెల్లగా వినిపిస్తున్నాయి లీలకి.

"అందానిదేముందండీ-సంస్కారం ముఖ్యం. అవసరానికి డబ్బులు ఖర్చు పెట్టడానికి వెనకాడను. అనవసరంగా ఖర్చుపెట్టను. అయాచితంగా ఎవరి దగ్గరా ఏం తీసుకోను. ఇంకో రకంగా వాళ్ళకి తిరిగి ఇచ్చేయాలి. అదీ నా పద్ధతి"

"మరి మీరు నాకిప్పుడు చేస్తున్న సాయం" శేఖర్ మొహమాటంగా అన్నాడు.

"మీది నిజంగా అవసరం అని నేను నమ్మేను! అందమైన అపాయం నుండి మిమ్మల్ని తప్పించి, నేనూ తప్పుకున్నాను లెండి" అన్నాడు.

ఇద్దరూ నవ్వుకున్నారు.

లీలకిప్పుడు తృప్తిగా వుంది. ఇప్పుడామె మనసు అలకలు, అపార్థాలు తొలిగి నిర్మలంగా ఉంది.

★

